# <u>పత్రికా ప్రకటన</u>

**తేది: 20.08.2017**

## కాలువలో కొట్టుకు పోతున్న భార్యా భర్తలను కాపాడిన ఏపిఎస్‌పి కానిస్టేబుల్ శ్రీనివాసరావుకు ప్రశంస

సినిమాకు తీసుకువెళ్ళలేదని చిన్న కారణంతో ఆత్మ హత్య చేసుకోబోయిన భార్యను మరియు ఆమెను కాపాడే ప్రయత్నంలో కాలువలోకి దూకి కొట్టుకుపోతున్న భర్త ప్రాణాలను చాకచక్యంగా రక్షించిన ఏపిఎస్‌పి కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాసరావును ది. 20. 8. 17న గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి. వి. రమణకుమార్ ఐపిఎస్ గారు అభినందించి, రివార్డును అందించి ప్రోత్సహించారు.

ది. 20. 8. 17న వాంబే కాలనీకి చెందిన రాజారెడ్డి (20) మరియు తిరుపతమ్మ (19)లు దంపతులు. సినిమాకు తీసుకువెళ్ళలేదనే చిన్న కారణంతో భర్తపై కోపగించుకుని క్షణికావేశంలో ఆత్మ హత్య చేసుకోవడానికి అలంకార్ థియేటర్ సమీపంలో ఉన్న ఏలూరు కాలువలోకి అకస్మాత్తుగా దూకింది. ఆ సమయంలో భర్త రాజారెడ్డి కూడా ఆమె ప్రక్కనే ఉండటంతో భార్యను కాపాడేందుకు తాను కూడా కాలువలోకి దూకడం జరిగింది. అయితే కాలువలో నీటి ఉధృతం అధికంగా ఉండటం వలన తాను కూడా నీళ్ళలో కొట్టుకుపోవడం జరిగింది. అదే సమయంలో అలంకార్ థియేటర్ ధర్నాచౌక్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఏపిఎస్‌పి కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాసరావు విషయం తెలుసుకుని కాలువలోకి దూకి నీటిలో కొట్టుకు పోతున్న భార్యను మరియు ఆమె భర్త ప్రాణాలు చాకచక్యంగా రక్షించడం జరిగింది.

కాలువలో నీటి ఒరవడి ఉధృతంగా ఉన్నప్పటికీ తన ప్రాణాలు సైతంలెక్క చేయకుండా ఇద్దరి ప్రాణాలు కాపాడిన ఏపిఎస్‌పి కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాసరావును విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి. వి. రమణకుమార్ ఐపిఎస్ గారు అభినందించి రివార్డును అందించడంతో పాటు భార్య, భర్తకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

-- xx --